# నెరవేరిన కోరిక

## కోమలాదేవి



'మీకు ఈ సంబంధం తప్పకుండా నచ్చుతుంది;" సోఫాలో కూచుని ముక్కుపొడి పొట్లం జోబిలోంచి తీశాడాయన.

ఆయన పేరు ముకుందరావు—మాజీ తెలుగు పండితులు.

మోహనరావు లీలామాత్రంగానవ్వి అన్నాడు 'ఇది పదకొండోసారి మీరిల్లా అనటం. ఇక వివరాలు చెప్పండి."

ఆయన ఒక్కపొడి సెంటు గుభాలింపుకు ముక్కు చిట్లించి సావకాశంగా నవ్వేశారు.

"వాళ్ళది రాజమండ్రి దగ్గఱ పల్లెటూరు. ఆయన స్కూల్లో మేష్టారు. కొద్దిగ పొలం వుందట.

అటు కాదు, వుంది. ఐదుగురు పిల్లలున్నారు. పెద్దమ్మాయికి మాత్రం పెళ్ళి చేశారు. ఒక ఎకరా మాగాణి అమ్మేశారు. రెండవఅమ్మాయి రాజమండ్రిలో బాబాయిగారింటవుంది. బి.ఎ. రెండవసంవత్సరం చదివి మానేసింది. ఆ...అదీ చెబుతాను పినతల్లి చనిపోవటంతో ఆయన రెండో పెళ్ళి చేసుకొన్నాడు. ఆమెకు బావగారికూతురు తమదగ్గరుండటం సుతరామూ యిష్టం లేదు. ఆయనకా చదవించే తాహతు లేదు. బి. ఎ. పాసయినా మంచి సంబంధం తేదు. బాబాయి చదివించినంతవరకు చదివింది. ఇక వీలులేక పోయే సమయంలో మానేసింది. అమ్మాయి చాల మంచిదని విన్నాను. అంతేకాదు అందమైన పిల్లకూడా... మీ అభిప్రాయం వాళ్ళకు తెల్పాను."

"ఏమన్నారు ?" ఆతృతతో ప్రశ్నించాడు.

"అభ్యంతరం లేదన్నారు. రహస్యంగా మాట్లాడితే ఫరవాలేదని అన్నారు ... మీరు ఎప్పుడు వచ్చేదీ ముందుగా రాయమన్నారు."

"ఎల్లుండి శనివారం. ఆ రోజున బయలుదేరుతాను. ఆదివారం సాయంత్రానికి వారింటికి వెళ్ళొచ్చు. ఇదే మాట రాయండి." పిల్లలు ముగ్గురూ అరుస్తూ వస్తున్నారు. సంచులు టేబిల్ మీద పారేసి తండ్రి ఒక్కడూ లేడని బితుకుబితుకుమంటూ నుంచున్నారు. రెండవపాప గీత - చటుక్కున బైటికి పరుగెత్తి రెండు సంవత్సరాల పాప చేయి పట్టుకుని లోపలికి తీసుకొచ్చింది. పెద్దవాడు గోపి మరొకచెయ్యి పట్టుకుని తండ్రిదగ్గరకు తెచ్చారు. ముగ్గుర్నీ దగ్గర కూచోబెట్టుకుని ఆనాటి బడి కబుర్లు అడిగి, చెప్పించుకున్నాడు. చిన్నది గిరిజ, అన్న చేతిలోని చాక్‌పీస్ తీసుకుని పలకమీద పిచ్చిగీతలు గీస్తోంది. ఆ దృశ్యాన్ని చూడలేక కళ్ళు త్రిప్పేసుకున్నాడు మోహన్.

"వీళ్ళ ముచ్చట చూట్టానికి వాసంతి లేదు."

హృదయంలో అంధకారం — ఆ అంధకారాన్ని చీల్చుకుంటూ వాసంతి రూపం - ఆమె నవ్వులు చిందిస్తూ నుంచుంది. హృదయాన్ని ఆమె ఆవరించింది. ఆతని పరధ్యానాన్ని చూచి లేచాడు ముకుందరావు.

"వస్తా బాబూ!" అని అతను లేచి వెళ్ళిపోయాడు.

పాపను మెల్లగా చేతుల్లోకి తీసుకుని హృదయానికి హత్తుకున్నాడు. పాప "నాన్నా నాన్నా" అంటూ మెత్తని చేతుల్ని తండ్రి చెంపలకి రాస్తోంది. విశాల నయనా లెత్తి చూస్తోంది. ఆ అనుభూతికి అతని కళ్ళు చెమర్చినై.

అది చిన్నయిల్లు; ముందర కొద్ది ఖాళీస్థలం వుంది. దాన్నిండా కూర గాయల పాదు లున్నాయి. ఒకవైపు మాత్రం సన్నజాజి పందిరినిండుగా వ్యాపించి వుంది.

మోహన్‌ను ఆహ్వానిస్తూ కోటేశ్వ రావు ముందు కొచ్చారు.

గదిలో రెండు కుర్చీలూ, ఒక మడత కుర్చీ, చిన్న టేబిల్ తప్ప మరి ఏమీ లేదు. గోడలకు రెండు క్యాలండర్లు, ఒక ఫొటో వ్రేలాడుతున్నాయి. పెండ్లి చూపుల హడావిడి కాస్తయినా లేదు.

ఒంటరిగా కూచుంటే వాసంతిని చూడటానికి వెళ్ళినవైనం గుర్తొచ్చింది.

* * *

ఆనాడు వాసంతి రతీదేవిలా వచ్చి సోఫాలో కూచుంది.

'ఒక పాట పాడుతల్లీ' అంటే సిగ్గు పడ్తూ 'నా కంఠం వినసొంపుగా వుండదు. పాట పాడమని బలవంతం చేయకండి,' అంది. ఎందుకోగాని ఆమె చెబుతున్నమాటలు విన్నవారు ఆమె సత్యమే చెబుతోందనుకున్నారు. తనకు వాసంతి నచ్చింది. ఇదొహ కారణంగా ఈ సంబంధాన్ని త్రోసి పుచ్చుతారేమో అన్న శంకతో చూచాడు. ఆమె నెమ్మదిగా కళ్ళెత్తి చూచి దించేసుకుంది. ఏనాటి అనుబంధమో - ఒకరి నొకరు అర్థం చేసుకున్నారు.

నిజంగానే వాసంతి పాడలేదు. బ్రతికించింది. ఏదో పాడి విసిగించ లేదు.

ఆనాడు 'పాటపాడు వాసంతీ' అని వెన్నెలరేయిని చందమామ దరి దాపున వున్న రేవతిని చూస్తూ మత్తుగా అడిగాడు.

వెన్నెల చిమ్మినట్లు నవ్వింది.

'నువ్వు చక్కగా నవ్వుతావు.'

'ఔను, అంతవరకే - కంఠం విప్పి పాడలేను. అందులో మాధుర్యం లేదు. ఈ అందమైన రేయి హాయి హాయిగా వుంది. భంగం చేయలేను.'

* * *

"ఒక్కళ్ళే వచ్చారు!" అప్పుడే వచ్చిన కోటేశ్వర్రావు మరోకుర్చీలో కూర్చున్నారు.

"ముకుందరావుగారికి మరోపని తగిలింది...మా తల్లిగారు ప్రయాణం చేసే స్థితిలో లేరు. ఒంటరిగా రావలసి వచ్చింది."

"ఆ...ముకుందరావుగారు అన్ని విషయాలు చెప్పారనుకుంటాను...?"

"చెప్పారు...మీ అమ్మాయితో నేను మాట్లాడాలన్న విషయం మీకు తెల్పా రనుకుంటాను..."

"ఆ...చెప్పారు...అమ్మా ఉమా! కాఫీపట్రాతల్లీ!" అని కేకేసి మోహన్



వైపు నిశితంగా చూచారు. ఏం మాట్లాడాలో బోధపడలేదు. ఆతని గూర్చిన వివరాలన్నీ ఇతనికి తెలుసు.

ఆమె కాఫీగ్లాసులు పెట్టిన పళ్ళెం పట్టుకొచ్చి బల్ల మీద పెట్టింది. అతని చూపులు ప్రథమంగా ఆమె వ్రేళ్ళ మీద కేంద్రీకరించినై. పొడవుగా, తెల్లగా, సుకుమారంగా వున్నాయి. దంతపుచెక్కలోని మార్దవం తొణికిసలాడింది.

ఆమె చేతులు జోడించి నమస్కరిస్తూ "నమస్కారమండీ!" అంది.

మోహన్ ప్రతినమస్కారం చేస్తూ తలెత్తి చూచాడు.

ఆమె పొడవుగా తెల్లగా కోల ముఖంతో చూడముచ్చటగా వుంది. గబుక్కున 'వాసంతి పొట్టి' అనుకున్నాడు.

"కూర్చుంటారా?" అన్నాడ మడతకుర్చీవైపు చూస్తూ.

"వద్దులెండి. లోపల మాట్లాడుకో వచ్చు. ను వ్వెళ్ళమ్మా" అన్నాడు.

ఆమె వెనుదిరిగింది. ఆమె వెళ్ళి వైపు క్షణం చూసి కాఫీ త్రాగటంలో నిమగ్న మయ్యాడు.

"లోపలికి రండి," అన్న స్త్రీ కంఠ విని అతడు లేచి మోహన్‌ను లోపలి తీసుకువెళ్ళాడు.

"ఈ పెళ్ళిచూపులు రహస్యంగా జరగాలని మా ఆశ. అమ్మాయిచేత మాట్లాడించటం ఇక్కడ ఎబ్బెట్టుగా వుంటుంది... పెళ్ళి కావలసిన పిల్ల...

చూచారూ...మీ కర్థం అవుతుం దను కుంటాను."

"తప్పకుండా ... బాగా ఆలో చించారు."

పెద్దహాలు నానుకుని చిన్నగది వుంది. దాని నిండా ధాన్యపుబస్తా లున్నై. ఓ ప్రక్కగా ఖాళీస్థలం వుంది. అక్కడ రెండు కుర్చీలు— కిటికీ దగ్గ రగా ఒకటి, కాస్తదూరంలో ప్రక్కగా మరొకటి వేశారు. తలుపుకు దిట్టమైన దుప్పటిని తెరగా కట్టేరు. తెర తొల గించి "వెళ్ళండి," అన్నా రాయన.

గదిలో అడుగు పెట్టగనే కిటికీ లోంచి చల్లని గాలి ముఖానికి కొట్టింది. మాలతీపుష్ప సౌగంధం మెల్ల మెల్లగా తేలివస్తోంది. దీర్ఘంగా ఆఘ్రాణించి కిటికీదగ్గ రున్న కుర్చీలో కూర్చున్నాడు. 'పాపం, ఆమెకు ఎంతో భయంగా వుండొచ్చు ... విధి లేక ఒప్పుకున్నదేమో! తను ఈ అంతు విధించటం ధర్మం కాదేమో! ఐతే తన కోరికలు వెలిబుచ్చటం ఎలా?'

ఆమె సరిగంచు నీలంరంగు నేత చీర తెర క్రింద కనబడగనే అతనికి ధైర్యం వచ్చి లేచి నుంచున్నాడు.

ఆమె గుమ్మంలో తలొంచుకుని తటపటాయిస్తూ నుంచున్నది.

"రండి...మీకు శ్రమ ఇస్తున్నాను.''

ఆమె మాట్లాడలేదు. లోపలికి వచ్చి నుంచుంది.

"కూర్చోండి."

ఆమె మౌనంగా కూర్చుంది. ఒక్క సారి తెగించి మోహన్ వైపు చూసింది. ఆ చూపులో అతను కొన్ని కావ్యాలు చదువగల్గాడు.

"మీకి వివాహం అంగీకార మేనా?" అతను గుచ్చిగుచ్చి చూస్తూ ప్రశ్నించాడు.

ఆమె చెక్కిళ్లు సొట్టలు పడినై. మందహాసాన్ని దాచుకుంటూ అంది:

"ఊఁ."

"ఎందుకు?'' చటుక్కున అన్నాడు.

ఆమె తృళ్ళిపడింది. అతనివైపు క్షణం తీక్షణంగా చూచి కళ్ళు వాల్చేసుకుంది. ఆ చూపులు అతని హృదయాన్ని గట్టిగా తాకాయి. బాధగా నిట్టూర్చాడు.

'తను ఈ ప్రశ్న అడగవచ్చునా?' అని మథనపడిపోతున్నాడు.

ఈ ప్రశ్నకు ఏమి జవాబివ్వాలో తోచక తికమకపడిపోతోంది ఉమ.

ఆమె మౌనం దాల్చింది.

"నన్నుగూర్చిన వివరాలన్నీ మీకు తెలుసునా?"

"తెలుసు.''

"ఆరేళ్ళ కొడుకు, ఐదేళ్ళ కూతురు, రెండేళ్ళ పాప ఉన్నట్లు తెలుసుకదా!"

"ఆఁ" ఆమె ఒక్కసారి అతని కళ్ళ లోకి చూచి తల త్రిప్పేసింది.

"మీ వయస్సెంత ? ... మీ రలా

చూడక్కండి-అసభ్యత అయినా అడుగుతున్నాను. ఇరవై సంవత్సరాలుండ వచ్చును - ఔనా ఉమగారూ?"

"ఇరవై ఒకటి." అంది తల త్రిప్పకుండానే.

"నా వయస్సెంత అని తెలుసుకోవాలని మీకు లేదూ! నాకు ముప్పైనాల్గు. మనిద్దరికీ చాల వ్యత్యాసం వుంది. ఏమంటారు?''

"అంత ఎక్కువ కాదేమో!"

''మీనించి ఏదీ దాచకూడదని నా అభిమతం. ఇది నూరేళ్ళపంట. తల్లిదండ్రి మాట విని మీరు అంగీకరిస్తున్నారేమో లేక మీ ఇష్టపూర్వకంగా ఒప్పకున్నారేమో! నాకు తెలియదు. ఇంకొన్ని విషయాలు కేవలం మీకు, నాకు మాత్రం తెలియవలసినవి. మీకు తెల్పిన అనంతరం మీ అభిప్రాయంలో మార్పు లుండవచ్చు. అందుకని స్వయంగా తెల్పాలని మీతో ఏకాంతంగా మాట్లాడాలని కోరాను... ఉమాదేవిగారూ! నాకు అర్ధాంగిఅయిన వ్యక్తి...నా సంతానానికి ... మాతృమూర్తి కావాలి ... ఆమెలో నా బిడ్డలు తమ అమ్మను చూడగల్గాలి. నా బిడ్డలకు తల్లి అయిన వ్యక్తి నాకు భార్య కాగలదు. నాకు కావలసినది భార్యకాదు——నా బిడ్డలకు తల్లి."

ఉమ త్వరితగతిని ఊపిరి పీల్చింది. నిశ్చలదృక్కులతో అతన్ని చూచింది. ఆమె మాట్లాడలేదు.

"మీ ఆలోచనలు నాకు తెలుసు.. ఇంతకుముందు నేను చూచినవారి కూడ ఇదే అడిగాను ... తల కో రీతిగా జవాబు లిచ్చారు. 'వారి ఏదైన బోర్డింగ్‌కు పంపితే బాగుంటుంది కదా? డబ్బు ఎంతైనా ఫరవా లేదు. పిల్లలకు కూడ హాయిగ ఉంటుంది'...మరొక ఆవిడ అన్నది 'ఇప్పుడు సరేనని తర్వాత మాట మీరితే ఏం చేస్తా'రని ఎదురు ప్రశ్న వేసింది.. దానికి నే నేమీ జవాబు చెప్పలే దనకోండి... మరొకరు...ఆమె సంపన్నుల యింట్లో పుట్టినది. 'మీక భార్యగా వుంటాను గానీ, నాకూ మీ సంతానానికీ మాత్రం సంబంధం లేదు అన్నది...ఇంకొక స్త్రీ మత్స్యగంధిలా అంది...'వాళ్ళను బాగా చూచుకుంటాను గానీ, నా సంతానానికి ఏ అన్యాయం జరుగదని హామీ ఇచ్చి కొన్ని వేలు నా పేర వ్రాస్తే బాగుంటుం' దన్నది...ఆమె మాటల నసలు పట్టించుకోనవసరం లేదు ... ఒకామె అనుమానంతో అన్నది: 'అంతా సహబుగా వుంది. పెళ్ళయిన తర్వాత మనసు మారితే దానికి బాధ్యురాల్ని కాను' అని...అందుకని మిమ్మల్ని కూడ అడుగుతున్నాను."

"సవతితల్లి తల్లి కాకూడదన్న

అనుమానం మీ కెందుకు రావాలి... వారి విషయంలో మీరు ఆందోళన పడటం సహజంగా వుందిగానీ, ఇంత మందిని చూచారు; ఒక్కరూ మీకు నచ్చలేదు. కారణం తెలుసుకో వచ్చునా?"

"అరె – మీకు తెలియదా?" అతను ఆశ్చర్యంతో అన్నాడు.

"ఏమిటి?" ఆమె ఆతృతతో ప్రశ్నించింది.


అతని కళ్ళు చెమ్మగిల్లటం చూచి ఆమె చలించిపోయింది. ఎందు కతను ఇంతలా మారిపోయాడు. అతను నేల కేసి చూస్తూ ప్రారంభించాడు. ఆమె ధైర్యంగా అతనివైపు చూస్తోంది.

"...అప్పుడు వాసంతి–అంటే ఆమె బ్రతికివున్న సమయంలో ఒక దీపావళి వచ్చింది. ఆనంద దీపావళి మా యింట్లో శోభాయమానంగా వెలిగిపోతోంది. దీపారాధన జేసి ప్రమిదలు సర్దింది వాసంతి. ఆమె కళ్ళుకూడ రెండు జ్యోతుల్లా వెలిగిపోతున్నాయి. నా చేతుల్లో చిన్నపాప వుంది. హడావిడినంతా మౌనంగా చూస్తున్నానే గాని, నా హృదయం ఆనందంతో పరవళ్ళు త్రొక్కింది. గృహం ఆనందానికే ప్రతిరూప మైంది. ఆరబెట్టిన మందుసామాను తాటాకు బుట్టల్లో నింపి అరుగుమీద పెట్టున్నాయి. అవి కాల్చే సమయంకోసం పెద్దవాళ్ళు ఎదురుచూస్తున్నారు. వాసంతి తన పని ముగించుకుని పాప నెత్తుకుని ప్రక్కగా కూచుంది. ఆరిపోతున్న జ్యోతులను చూచిం దామె. ఉద్ధరిణెడు నూనె పోసేవంతు నా కొచ్చింది... పిల్లలు అగ్గిపెట్టెలు కాకరపువ్వులతో తృప్తి చెందారు. చిన్నపిల్లాడినై ఆ బుట్టలోని మిగతావి కాల్చేస్తున్నాను... తారాజువ్వలు. ఆటం బాంబులు..."

ఉమకు విసుగేసింది. 'ఎందు కీభారత మంతా!' ఆమె చుట్టూ చూచింది.

"...అన్నీ కాలుస్తున్నాను..." అతని ముఖం బాధతో ఏవో జ్ఞాపకాలతో ముడుచుకుపోయింది. అతను నిట్టూర్చాడు.

"ఏమైందో...ఎలా అయిందో...ఏ విపరీతశక్తి తన ప్రభావం చూపిందో– నా కేమీ అంతుపట్టదు. పెద్దవాడు హడావిడిలో కేరింతాలుకొడ్తూ అమావాస్యచీకట్లో చిదిమిన చందమామలా వెలుగు వెదజల్లుతున్న తారాజువ్వల కేసి చూస్తూ – ఏమైందో, ఒక్కసారి కేకేసి చేయి విదిలించాడు. ఆకాశంలో నక్షత్రాలు రాలుతున్నట్లున్న ఆ సుందరదృశ్యం చూడటంలో నిమగ్నమై, మనదగ్గర– ఈ భూమ్మీద, ఈ పరిసరాల్లో ఏం జరుగుతున్నదో ధ్యానం వుంచని మాకు, ఈ కేక హృదయాల్ని చీల్చివేసింది. ఒక్క




సారి దృష్టి క్రిందికి మరల్చిచూడటం 'సుర్'న తిరుగుతున్న విష్ణుచక్రం దూసుకుంటూ గిరిజ – పదిమాసాలు నిండని నా తల్లి–కండ్లకు అతిదగ్గరగా దూసుకుపోయింది...అదే సమయంలో వాసంతి చేతితో దాన్ని అటకాయించ బోయి చేయి కాల్చుకున్నది. పాప హృదయవిదారకంగా కెవ్వు మంది. గోపాల్ విష్ణుచక్రం కాల్చాడు. దాని విసురుకు భయపడి విసిరివేశాడు ... వాడికి తెలియదు, తెలియనితనంతో అతి దారుణమైన క్రియ చేశాడనీ, నా తల్లి ప్రాణాల్ని నిలువున తీశాడనీ వాడికి తెలీదు...ఇక ఎన్నటికీ తెలియదు –వాడికి చెప్పనుకూడ...

ఉమ కుర్చీలోంచి ముందుగా వంగి ఆతృతతో అంది "మీ పాపకు..." ఆతని కళ్ళలో కళ్ళు కలిసినై. త లొంచుకుని మౌనం దాల్చింది.

"ఔను...గిరిజకుకళ్ళు కనబడవు."

అతను కన్నీ రొత్తుకుంటుంటే ఆమె చూడలేకపోయింది. జాలితో కిందికి చూస్తూ కూచుంది.

అతడు దీర్ఘంగా నిశ్వసించాడు. "ఆ...నా తల్లి అంధురాలు...చాల రోజులవరకు ఈ హఠాత్సంఘటన ధాటికి తట్టుకోలేక అల్లాడిపోయాము. ఆమెకు దీపావళి రాత్రు లంధకార మైనట్లు నా జీవితాన్నికూడ అంధ కారం జేస్తూ వాసంతి వెళ్ళిపోయింది."

ఉమ ఆమె మరణ వివరా లడగ

లేకపోయింది. ఆమె కా ధైర్యం లేకపోయింది

"ఇప్పుడు గ్రహించగలరు కదూ! ఒక్క మాటలో చెప్పాలంటే, ఉమ గారూ! ..నా భార్యగా వచ్చే స్త్రీ స్థానం – ముందు గిరిజ తల్లిస్థానం ఆక్రమించుకోవాలి. తరువాత ఆమె నా భార్య కావాలి. గిరిజ ఆమెలో తన తల్లిని చూచి ఆనందించే క్షణం నా కత్యంత అమూల్యమైనది.. "

ఉమ తటపటాయించింది ... విధి లేక అన్నది "మాట యిచ్చినతర్వాత ఉల్లంఘిస్తే ఏం చేస్తారు "

అతడు పేలవంగా నవ్వాడు

"అందరూ అడిగిన ప్రశ్న మీరూ వేశారు ..ఒక్కటి తెలుసుకోండి–గిరిజ తల్లిగా ఆ స్త్రీ రాణిస్తేనే ఆమెను భార్యగా గౌరవించి అర్ధాంగిగా ప్రేమిస్తా నన్న షరతు పెట్టటంలేదు అంత కఠినహృదయం నాలో లేదు. . ఎప్పుడైతే మాట నిలబెట్టుకోరో, అప్పుడే నేను నా జీవితాన్ని నా బిడ్డల కోసం అంకితం జేసి వారి భవిష్యత్తుకై పాటుబడతాను ఆమెకు .. ఆమెకు భర్తగా నా విధి నిర్వహిస్తాను ... అంతేకాని ఆమెకు నే నొక యంత్రంగా మాత్రం వుంటాను ... అంటే నా హృదయంలో ఆమెకు స్థానం లేదు. ఆ వెలితి చాలదూ స్త్రీని...స్త్రీని..."

అతను తల పట్టుకుని, తల అల్లలాడించి మౌనం దాల్చాడు

ఉమ హృదయం దడదడలాడింది. దాని భావం తనూ అర్థం చేసుకోలే దేమో!

"అభ్యంతరమా?" ఆమె చటుక్కున తలెత్తింది. "ఏమి టిది?"

అతని చేతిలో సిగరెట్ అగ్గిపెట్టె.

"ఫరవాలేదు, కాల్చండి" ఆమె శూన్యంలోకి చూస్తోంది.

కొన్ని నిమిషాలు దొర్లిపోయాయి.

గదిలో సిగరెట్ పొగ వాసన వ్యాపించివుంది

ఆమె తలుపుదెస చూచింది బామ్మ గారు తారట్లాడి వెళ్ళారు

"ఇం కేమైనా..."

సిగరెట్ నలిపివేసి ఆ తునకను తిరిగి పెట్టెలో పెట్టుకోబోయాడు

"పరవాలేదు. కిటికీలోనించి అవతల పారవేయండి"

"థాంక్స్" అని ఆ ముక్కను విసరిపారేశాడు.

"ఇప్పుడు చెప్పినది చాల స్వల్పం నేను కోరింది చాల స్వల్పం మరొక్క విషయం వుంది నేను విపులంగా చెప్పలేను అర్థం చేసుకోగలరు... మీకూ నాకూ దప్ప ఈ విషయం మ రెవ్వరికీ తెలియకూడదు..."

ఉమ గాజును చేతిచుట్టు త్రిప్పుతోంది అతనిదెస ఒక్కసారి చూచి తలొంచుకుంది

"వినండి ఉమగారూ ..ఆ స్త్రీ ఎప్పటికీ తల్లి కాలేదు"

ఆమె చటుక్కున తలెత్తి చూచింది అసహజమైనది ఏదో వింటున్నట్లున్నాయి ఆ చూపులు అంతత్వరగానూ తల దించేసుకుంది ఆ మాటలు ఒక్కొక్క పదం హృదయంలో నాటి ఒక రూపానికి రావటానికి చాల కష్టమైంది ఆ భావం స్ఫురించగనే ఏదో పోటు ప్రారంభమైంది

"నేను ఆమెనించి చాలా కోరుతున్నాను ఇంత త్యాగం కోరటంలో నే నెంత స్వార్థపరుడినో గోచరిస్తోంది కదూ!" అతను జాలితో అన్నాడు

ఉమకు ఏం జవాబు చెప్పాలో తోచలేదు!

ఏవో ఆలోచనలతో హృదయం బరువెక్కింది. 'అమ్మా నాన్నా ఈ సంబంధాన్ని నిశ్చయం చేయాలని ఉబలాట పడ్డారు రెండోది అయితే మాత్రం ఏం, చక్కని సంబంధం, అంత ధనవంతులు కాకపోయినా తిండికి, బట్టకు కరువుండదు అతన్ని చూచి లోపలికి రాగానే అమ్మ తృప్తిగా నవ్వింది 'బాగున్నాడే అబ్బాయి' అంటె, తన హృదయం ఆనందంతో, తృప్తితో నిండిపోయింది ... పరవా లేదు, తను సరిపెట్టుకోగలదు పిల్లలుంటె మాత్రం ఏముంది. తనకు జ్ఞానం తెలిసినప్పటినించీ ఇంట్లో పిల్లలున్నారు వాళ్ళను పరామర్శించటం తనకు చేతనవును వాళ్ళను సవతి తల్లిగా చూచేటంత కఠినహృదయం తనకు లేదు...తనకు పిల్లలు పుడ్తే... అహా-పిచ్చిదానా నీకు పిల్లలు పుట్టరు తనకు పుట్టరు...తన గర్భం వెలితిగా, శూన్యంగా వుండిపోవలసిందేనా? దేవుడు సృష్టించిన ఈ బంగారుగనిలో బంగారు దొరకదా! రాళ్ళు రప్పలేనా? అమ్మా అంటూ పిల్చే ఆ చిన్నారినోరు, ఆ కంఠం. ఊహా లోకంలోనే కరిగిపోవాలా? ..ఎంత త్యాగం...ఇంత త్యాగం తను చేయలేదు...హృదయం భగభగ మండుతోంది ఆమె శరీరం తీవ్రంగా కంపిస్తోంది 'ఇంతకుబదులు మంచిఆయాను కుదుర్చుకోరాదూ?' భార్య కావాలి కానీ ఆమె తన బిడ్డలకు తల్లి కాకూడదు...ఎంత కఠిన హృదయం ఎంత త్యాగాన్ని కోరుతున్నాడు' .. ఆమె పెదిమలు కంపిస్తున్నాయి

నెమ్మదిగా ఉద్రిక్త కంఠంతో అంది "మీకీ హక్కు లేదు...హక్కు లేదు"

"ఔను...నాకు తెలుసు...నేను...నేను రాకుండా వుండవలసింది...ఇంత త్యాగం కోరుతున్నాను-అనర్హుడిని ఇదిమాత్రం తెలుసుకోండి... వాసంతి మరణానంతరం నేను నిశ్చయించుకోలేదు గిరిజ జన్మించిన తరువాత వాసంతీ నేనూ కూడబలుక్కున్నాము వాసంతి పోతుందని అనుకోలేదు .." అతనికంఠం రుద్ధమైంది.

మళ్ళీ నిశ్శబ్దం.

బైట అడుగుల సవ్వడి. చిన్న వాళ్లు తెర తొలిగించి చూచి వెళ్తు న్నారు సంధ్యచీకట్లు వ్యాపించినై మాలతీపుష్ప సౌరభం ఆ గ దిలో తారట్లాడుతోంది

ఆమె లేచివెళ్ళి లైటు వేసొచ్చి మరల కూర్చుంది.

అతను లేచి ఆమెదగ్గరగా వెళ్లాడు చేతిలో చిన్న కాగితం వుంది.

"ఉమగారూ! ఇక మాట్లాడవలసిం దేమీలేదు వివాహానికిముందరే ఈ విషయం మీతో చెప్పటం నాధర్మం. అందరికీ చెప్పాను ... మీకుకూడా తెల్పాను ... మీరు ఆలోచించు కోండి... ఇది నా అడ్రస్ ... మీ నిర్ణ యాన్ని ధైర్యంగా నాకు రాయండి వచ్చే ఆదివారంలోపల మీ నిర్ణయం తెల్పాలని కోరుతున్నాను ... మీకు శ్రమ యిచ్చాను క్షమించండి ..."

ఆమె మౌనంగా కాగితాన్ని అందు కుంది.

"మీకు చాల థ్యాంక్స్ ... వస్తాను ... నమస్కారం," అంటూ చేతులు జోడించాడు ఆమె చేతులు జోడించింది...

అతను బైటికి నడిచాడు

తన జీవితంలోంచి ఈవ్యక్తి శాశ్వ తంగా వెళ్ళిపోతున్నాడు

తన హృదయ కవాటాలు అతని కోఅకు తెఱువబడవు.

అతను వెళ్ళిపోయాడు


"అలా వున్నావే మే? ఏం మాట్లాడాడు?" బామ్మ ఆతృతతో అడిగింది.

"ఆ... ఏం లేదు," తేల్చిపారేసింది

"ఏం జరిగిందే, ఏమడిగాడు?" తల్లి ప్రశ్న.

"ఏమీలేదు," నిర్లిప్తతతో జవా బిచ్చింది

ఆరాత్రి పడుకున్నదేగాని ఉమకు నిద్ర దూరమైంది. ఎంతోమంది రెండవ మూడవ పెళ్ళి చేసుకుంటున్నారు వారంతా ఇంతగా ప్రయత్నాలు చేస్తున్నారా? తన పిల్లల భవితవ్యం శోభించాలని తాపత్రయ పడ్తున్నారా? పోనీ ప్రయత్నించినా 'మారుతల్లి' ఒక్కొకసారి 'సవతి' తల్లి అయి పోయినా పట్టించుకోకండా కళ్లు మూసుకున్న మగవాళ్ళను చూచింది. స్వంత బాబాయి భార్య ఏమీ లేకుండానే సవతి పేరు బాగా సంపా దించుకుంది. ఇలాంటి స్త్రీకి మారుపిల్ల లుంటే వారి గతేంకావాలి? ఉన్నారే అనుకుంటే తన స్వంత సంతానంపట్ల చూపే ప్రేమానురాగాలు వారిపట్ల ఆవంతయైన కలిగుంటుందా? అలాంటి సందర్భంలో బాబాయికి పిల్లలే కన్నే శక్తి లేకపోతే తను ఆనందించేది




కాదూ ! ప్రథమ సంతానానికే అన్యాయం జరుగలేదని తను తృప్తి పడేదికాదూ !

కానీ...కానీ...ఇది ఊహించరాని ఘోరం తను సహించలేదు. తను తన సమస్తం ధారపోయగలదు తన భర్త కురూపి అగుగాక, తీదవాడగుగాక, తను బాధపడదు ముసలివాడైనా ఫరవాలేదు—రెండవదికాదు మూడవ పెళ్ళి చేసుకోటానికి తను సంసిద్ధమే తన భర్త అటెన్షన్ ప్రథమ సంతానంతో పంచుకోటానికి కూడ తయారుగ వుంది — కానీ .తన కోక స్వంతది— నాది...నా స్వంతం అనుకోదగ్గ పాప వుండాలి అది తన గర్భంలో పండాలి. . తన ఒడిలో పెరగాలి, తన నోముల పంటయై తన కళ్ళెదుట వర్థిల్లాలి. తమ ప్రేమచిహ్నమై తనకు, తన భర్తకు మధ్యనున్న బాంధవ్యాన్ని పటిష్ఠం చేయాలి. మీకు మీపిల్లలున్నారు—వారిని నేను ద్వేషించను, కానీ నాకు నాపాప వుంది ఆ పిల్లను చూచినట్లు నా పాపను మీరు చూడాలి తన భర్త తన పాపను, తమ స్వంత పాపను దగ్గరగా తీసుకుని హృదయానికి హత్తుకుంటే, తన హృదయం ఆనందంతో పరిపూర్ణత చెందాలి ఆకోరికలు బలవత్తరమై ఉమ హృదయాన్ని కలుషితం చేశాయి ఆమె మంచంమీద పొర్లుతోంది, అశాంతితో, వేడి నిట్టూర్పులతో గంటలకు గంటలు గడుపుతోంది

ప్రక్కఇంట్లో చిన్నపాప ఏడుపు విచలితయై లేచి కూచుంది

"నా తల్లి ... బంగారుతల్లి ... జో

...జో...తల్లి చిచ్చికొడ్తోంది పాప నిద్రపోయిన గుర్తుగా మరి ఏడ్పు విన రాలేదు

ఎక్కడో . చిన్నపాప . అమ్మా అని లేచింది...ఆ పాప కేం కావాలి? . ఆ పాప అంధురాలు...అంతా అంధ కారం.. శూన్యం ... ఏమీలేదు... అంతాఅయోమయం ఎవరు లేచి ఏమి ఇస్తారు? అమ్మా...అని అరుస్తోంది... ఏం కావాలి తల్లీ ... ఆప్యాయమైన పిలుపు ..హృదయాన్ని రంజింపజేసే, ఆ జవాబిచ్చే వ్యక్తి దూరమైతే ఆ పాప గతి' ఆమె పిలుపు ఈ అనంత జగతిలో, ఈ గాలిలో లీనమైపోవాలి ఆ రెండు కళ్ళకు తానే కళ్ళై, ఆ చిన్నారి హృదయాన్ని తృప్తిపరచే తల్లి-అమ్మ - లేదు

"అమ్మా" అన్న పిలుపు!

ఉమ చటుక్కున ఇటు తిరిగింది చెల్లి ఎందుకో పిల్చింది అమ్మ జవా బిచ్చింది ..

ప్రక్క ఇంట్లో పాప అమ్మా అంటోంది

ఉమ హృదయం 'అమ్మ' ను దింపుకుంది...

ఔను, తనుండలేదు, పాప లేకుండ తనుండలేదు ఈ స్త్రీజన్మ సార్థక మౌతూ తన కొక పాప కావాలి ఈ గర్భాని కర్థం వుండాలి తన కోర్కె సిద్ధించాలి...తను ఇంత త్యాగం చేయ గలదా! సాధ్యమౌతుందా! లేదు... తను అమ్మ శబ్దానికి రూపకల్పన చేయ గలదా!

ఉమ నిద్రించేసరికి మధ్యరాత్రి దాటి పోయింది!

రెండు రోజులు అగి మోహన్‌కు లేఖ రాసింది

ఏ స్త్రీ కూడ అంగీకరించదని మోహన్‌కు తెలుసు ఆమెను శోధించ టానికి తన దగ్గర ఏమీలేదు. ఒక అంధు రాలు తప్ప తను అంతగా ఉన్నవాడు కూడా కాదు

మరి దేన్ని చూచి ఆమె అంగీక రిస్తుంది?

పాప గిరిజ "నాన్నా" అంటూ లోపలికొచ్చింది ఆమె తడుముకో కుండా మెల్లగా అడుగు లేస్తూ వచ్చింది

"ఉత్తలం నాన్నా .. అమ్మ లాచిందా?"

ఉత్తరా న్నందుకుంటూ పాపను మరొకచేత్తో హృదయానికి హత్తుకు న్నాడు...లేఖ ... క్రొత్తదస్తూరీ ... లేఖ దళసరిగా లేదు. ఎందు కుంటుంది? అతనికి తెలుసు దానిలో ఏముండేది పాప శూన్యమైన కళ్ళలోకి చూచి మనసులోని దుఃఖాన్ని అణచుకు న్నాడు లేఖ తెరచి చదివాడు అది చిన్నలేఖ అవుతే నేమి!

"పాపను గట్టిగ కౌగలించుకున్నాడు.

"గిరిజా...అమ్మా...అమ్మ రాసి నదే నీకే రాసింది...నా తల్లి...ఎంత అదృష్టవంతురాలివమ్మా "

"ఏదీ అమ్మ?'' అమాయకంగా అడిగింది

"పిల్చుకొస్తాను తల్లీ! త్వరగానే తెస్తాను...నీ కో అమ్మను తెస్తాను "

* * *

మోహన్ ఉమల పెళ్ళి నిరాడంబరంగా జరిగింది

ముకుందరావు మరిద్దరు బంధువులతో వెళ్ళాడు మోహన్ వృద్ధతల్లి క్రొత్తకోడలుకోసం ఆతృతతో వేచి వుంది. ఆమె జారిపడి కాలు విరగ్గొట్టుకుని నాల్గునెలలుగ అసుపత్రిలోనే వుంది అక్కడే ఆమెను పరామర్శించగలరు ఇంటి కొస్తే ఎవ్వరూ వుండరు

పెళ్ళయిన వెంటనే కారులో తిరిగొచ్చారు

ఉమ కిదంతా ఒక కలలా వుంది. కారు...ఎక్కడిది? స్నేహితులదట! నవ్వుకుంది – రెండవ పెళ్ళి అయినా తన భర్తకు...!

ఆమె నవ్వు గమనించి మోహన్ మెల్లగా చేతి నందుకున్నాడు

ఉమా! నవ్వుతున్నావేం? ఈ అట్టహాసానికా?"

ఆమె సిగ్గుదొంతరచాటున ముడుచుకుపోయింది. సిగ్గుతో బరువెక్కిన నేత్రద్వయాన్ని తప్పించేసింది.

చెట్లుచేమల్ని, కాలువల్ని, కొండల్ని దాటి కారు రోడ్డుమీద దూసుకుపోతోంది పండువెన్నెల పృథ్వి మీద పరుచుకుంది

"ఉమా! నిద్రవస్తోందా? ఇటు నా భుజంమీద తల ఆనించుకో"

ఆమెకు అహ్వానా న్నంగీకరించే చొరవ లేకపోయింది

అతను కారు ఆపేడు .."ఉమా... నీకు క్రొత్తగా వుంది సిగ్గుపడ్తున్నావు ...కానీ...నాకు సుపరిచిత వ్యక్తిలా వున్నావు. ఈ అనిర్వచనీయ బాంధవ్యము ఆనాడు నీ లేఖను చూచి నప్పుడు బలపడింది ... నాకోసం ... వాసంతి స్థానా న్నాక్రమించి, మా ఇంటి లక్ష్మివై, గిరిజకు తల్లివై, ఆమె హృదయంలో ఆశాజ్యోతి వెలిగిస్తావని దృఢవిశ్వాసం నాకుంది ... నీ త్యాగానికి ప్రతిఫలం నేను ఏ విధంగాను ముట్టజెప్పలేను, ఉమా...నేను ఏమీ ఇవ్వలేను. నా హృదయంలో చోటుతప్ప!"

"అది చాలు,'' ఆమె ఆవేశంతో మత్తుగా అన్నది.

రోడ్డు ప్రక్క మడుగులో కలువలు విప్పారి ఉన్నాయి తెల్లగా మెరుస్తూ శీతకిరణ తాకిడికి, మధురానుభూతికి లోనైనా ఆ పూలను చూస్తూ తన్ను తాను మైమరచిపోయాడు

"ఉమా! అటుచూడు. ఆ కలువలు

సజీవమై రేరాజు నాహ్వానిస్తున్నట్లు లేదూ? అతడు కవ్విస్తూ ఆటాడుతున్నట్లు మబ్బుచాటున మాయమై బయటికొస్తుంటే...ఆపిల్లగాలికి అవి సుతారంగా నాట్యమాడుతూ ఎదురుచూస్తుంటే ... ఈ ప్రకృతిని చూస్తుంటే అశక్తుడనౌతున్నాను''

ఉమ సుధలు చిందేలా నవ్వింది ఆ నవ్వుకు కలువలు వికశించాయి!

"కాఫీ పోసిస్తావా? తెల్లవారికి ఇల్లు జేరాలి''

ఉమ కాఫీ పోసి అందించింది. అతను త్రాగి ఆమెను త్రాగమన్నాడు

ఉమ కాసిన్ని త్రాగింది. మళ్ళీ కారు కదిలింది

వెన్నెల వెలుగుబాటలో వారి జీవితాలు పయనిస్తున్నలా వుంది ఉమ కిటికీకి తల ఆనించి కునుకుదీసింది.

ఆమెకు మెలకువ వచ్చేసరికి తన మీద దుప్పటి కప్పబడివుంది కారు మెల్లగా పోతూంది

ఆమె సిగ్గుపడ్తూ భర్తకేసి చూచింది. "నిద్రపట్టేసింది''

"చాల మంచిపనిచేశావు ... లేకపోతే ఎన్నిసార్లు కారు ఆపవలసి వచ్చేదో! ఎన్ని సుందర దృశ్యాలను చూచాను...! నీవు నిద్రపోబట్టి ఇంత దూరం రాగల్గాను...ఉమా...నువ్వు డ్రైవింగ్ నేర్చుకుంటే...నాకు...''

ఉమ చటుక్కున అంది "ఎందుకూ? కారు లేకుండా..."

నిద్రతో భారభరితమైన కళ్ళను ఆమె కళ్ళతో కలిపి హాయిగ నవ్వేడు "నిజమే నీ సాన్నిధ్యంలో అన్నీ మర్చిపోతున్నాను.''

ఆ మాటలకు ఆమె హృదయం ఆనందంతో పురివిప్పి నాట్యమాడింది ముఖంమీద చన్నీళ్ళు చిలకరించుకుంది

భర్త ముఖంలోకి పరీక్షగా చూచింది అలసిన ముఖం చెదరిన ముంగుర్లు నుదుటిమీద అల్లలాడుతున్నాయి. కనబడినంతవరకు కన్ను ఎర్రగావుంది ఆమె భర్త చేతిమీద చేయి వేసి దగ్గరగా జరిగింది ''అలసిపోయారు, కాస్సేపు ఆగుదామా?"

ఆమె నడుంచుట్టూ చేయివేసి దగ్గరగా లాక్కున్నాడు

"వద్దు ఉమా! గిరిజకు మాట ఇచ్చాను – ఎదురుచూస్తూంటారు. నీకోసం."

ఉమకు కాస్త అలవాటైంది కాళ్లు ముడుచుకుని భర్తదగ్గరగా కూచుంది కారు వెన్నెలను దూసుకుంటూ జోరుగా సాగిపోయింది

బాలభానుని తొలి కిరణాలు పృథ్విని చుంబించిన తరుణాన ఇల్లు చేరారు ఆ గృహంలో పెళ్ళిహడావిడి లేదు

కారు పోర్టికోలో ఆగింది ఉమ ఆశ్చర్యంతో చూచింది

# అమ్మానాన్నకే బహిష్కారమా?



"ఇల్లు ఇంత పెద్దది?'' భర్తవైపు ప్రశ్నార్థకంగా చూచింది.

"నాన్నగారు కట్టించిన ఇల్లు ఉమా...దిగు;" తలుపు తెరిచాడు.

ఆమె కారు దిగి కుచ్చిళ్లు సర్దుకుంది. ఆమెవైపు తదేకంగా చూస్తున్న మోహన్ వైపుచిరుకోపంతో చూచింది.

మోహన్ నవ్వేశాడు.

నౌకరు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"పిల్లలు లేచారా?"

"లేరు బాబయ్యా! గిరిజమ్మ లేచారు."

"సామానులు లోపల పెట్టు."

మోహన్ ఉమ చేయి అందుకుని మెల్లెక్కాడు. తలుపు సమీపానికొచ్చాడు. మెష్ వర్క్ తలుపు మాత్రం వేసుంది. ఆ తలుపులోంచి డ్రాయింగ రూమ్ కనబడింది. అధునాతన పద్ధతిలో అమర్చిన ఆ గదిని చూచి క్షణం స్తంభించిపోయిందామె.

"ఉమా..." ఆశగా ఆమెవైపు చూచాడు. ఒకనాడు తనూ వాసంతీ వచ్చారు. ఎంతహడావిడి– పేర్లు చెప్పించారు. ఎంతసందడి, ఎన్ని ఆశీర్వాదాలు, ఎంత సంతోషం! అతని కళ్లు చమర్చినై.

"ఉమా.''

"ఊఁ."

"నిన్ను నేనుదప్ప ఎవ్వరూ ఆహ్వానించటానికి లేరు ... కుడికాలు పెట్టి

లోపలికిరా... నా ప్రేమసామ్రాజ్ఞివై ఈ గృహానికి లక్ష్మివై గిరిజకు అమ్మవై పోతూ లోపలికి రా..."

ఉమ అశ్రుపూరిత నయనాలు వాల్చేసుకుని లోపల అడుగుపెట్టింది.

ఆమె చేయి నందుకుని లోపలికి తీసుకెళ్ళాడు

"పాప-గిరిజ ఎలా వుంటుంది," పాపను చూడటానికి ఆమె ఆత్రపడుతోంది

"ను ప్విక్కడ కూచో ఉషా ... పాపను తెస్తాను"

పరాయిదానిలా ఒంటరిగా ఆ గదిలో కూచుంది బంగరు సూర్యకిరణాలు ఆ గదిలో ప్రసరిస్తున్నాయి. గాజుకుండీలోని చేపలు ఇంద్రధనస్సులు వెదజల్లుతున్నాయి. ఆమె కూర్చుని ఎదురుచూస్తోంది.

పాప అడుగులు తెర క్రింద అగుపించాయి

ఉమ గుండెలు ఝల్లుమన్నాయి. లేచి నుంచుంది

పాపను లోపలికి తెచ్చాడు మోహన్ తండ్రిచేయి గట్టిగ పట్టుకుని వుంది. వంకీలు తిరిగిన చిక్కని నల్లని జుత్తు, పాలు కారే బుగ్గలు, కెంపులు మూటలు గట్టిన చెక్కిళ్ళతో, పెద్ద కళ్ళతో చూస్తూ జాన్సన్ బేబీలా నడిచి వస్తున్న ముద్దులు మూటగట్టే పాపను చూస్తూ అచేతనంగా నుంచుం దామె.

బాగా లోపలికి వచ్చారు ఉమ చకచక వెళ్ళి మోకాళ్ళమీద కూచున్నది పాప చేతి నందుకుంది. "గిరిజా ... పాలు తాగావామ్మా!" అంది ఆప్యాయంగా. పాప ఇంత ముద్దుగా అందముగా వుంటుం దనుకోలేదు తను!

"అమ్మా... తాగలేదు .."

ఉమ పాపను తన ఒడిలో కూచుండ బెట్టుకుని జుత్తు సవరిస్తోంది పాప అమ్మా అమ్మా అంటూ ఆమె ఒడిలో ముద్దులు కురుస్తోంది

ఆమె తలెత్తి చూచేసరికి మోహన్ అక్కడ లేడు

ఉమ నేత్రా లశ్రుపూరితా లైనై.

"పద, పాలు త్రాగుదువుగాని."

అంటూ పాప చెయ్యి పట్టుకుంది పాప ... ఉమను ... సరాసరి డైనింగ్ రూమ్‌వైపు తీసుకెళ్ళింది. పిల్లలు నిద్ర లేచారు ఉమ కాలకృత్యాలు తీర్చుకుని గృహకృత్యాల్లో నిమగ్నమై పోయింది

"ఈ రోజు విశ్రాంతి తీసుకోరాదూ ఉమా!" అత్తగారు నీరసంగా అంటే ఆమె పట్టించుకోలేదు

పదకొండు గంటలకు భర్తను సాగనంపటానికి బైటకొచ్చింది కారు ఆగివుంది!

"వస్తా ఉమా!" అంటూ కారు తలుపు తెరిచాడు

"మళ్ళీ సాయింత్రం వస్తాను. రెండు గంటలకు టిఫిన్ పంపు"

"అయితే నువ్వూ త్రాగు" అంటూ కప్పు క్రింద పెట్టాడు.

ఉమ కిదంతా క్రొత్త. సినిమాల్లో చూడటం, పుస్తకాల్లో చదవటం తప్ప. ఈ విధమైన జీవితం తను చూడలేదు. భర్త కెదురుగ కూచుంది. సుస్నిగ్ధ లావణ్యం తొణికిసలాడే ఆ పాలభాగం పైన అల్లలాడే పొడివెంట్రుకల్ని చూస్తూ చప్పరించాడు. ఆమె పెదిమలపై అరుణిమ చూస్తూ, తన్మయుడౌతూ, 'వాసంతి పెదిమలుకూడ అందంగా వుండేవి' అనుకున్నాడు.

ఆరాత్రి ప్రథమంగా భర్తదరి చేరిందామె.

ఆమె తొలిసారిగా జీవితం అర్థాలు తెలుసుకుంది.

మదురాతి మధురమైన ఆ వెన్నెల వెదజల్లుల్లో, ఆ అపూర్వానుభూతి నాస్వాదిస్తూ తన్మయులౌతూ ఉత్తేజితులౌతున్న సమయంలో—

"అమ్మా!" అన్న పిలుపు ప్రక్కగదిలోంచి వినవచ్చింది.

భర్తఒడిలో సింగారాలు ఒలకబోస్తూ పరవశిస్తున్నఉమ, భర్త బాహుబంధాలను చటుక్కున విడిపించుకుని, భర్తకేసి క్షణం చూచి లేచి నుంచుంది. అతడు ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు.

"ఇప్పుడే వొస్తాగా!" అంటూ భర్త చేతిని విడిపించుకుని గబగబ వెళ్ళింది.


మోహన్ హాయిగ ఊపిరి పీల్చాడు. ఆతని కళ్ళలో నీరు నిలిచింది! ఇలాంటి భార్యకోసం తను ఎందరినో వద్దన్నాడు. ఎంతో వెదకాడు. తన శ్రమ ఫలించింది. వాసంతికూడ ఇంతేకదూ! ఇప్పుడే వస్తానంటూ హడావిడిగా పరుగుదీసేది! వాళ్ళను సముదాయించి అపురూపలావణ్యాన్ని ఒలకబోస్తూ తన కౌగిలి చేరేది!

ఆమెకోసం నిరీక్షిస్తూ పడుకున్నాడు మోహన్.

వెన్నెలరాత్రులు తిరిగొచ్చాయి. ఆ గృహం నూతనోత్తేజాన్ని పుంజుకుంది. దినాలు నిర్విరామంగా, నిర్వికారంగా దొర్లిపోతున్నాయి.

గిరిజ మంచానికి సమీపంగా వున్న కిటికీ క్రిందుగా, మంచు కురవకండా, మీద తెర కట్టివుంది. దాని క్రింద పచ్చనిగడ్డి మెత్తగా వుంది. పెద్ద జంపకానా పరచి నాలుగైదు తలగడలు వేసున్నాయి. నిద్రాదేవి శ్వేతవర్ణ వల్లెవాటు వేసుకుని కునికిపాట్లు పడ్తోంది. జగతి మత్తుగా మత్తిల్లి మైమరచి మధురస్వప్నంలో లీనమైపోయింది. మోహన్ ఉమకోసం వేచి వున్నాడు

ఏదో తపనతో కొట్టుకులాడిపోతున్నాడు. కన్నుల్లోని అనురాగం నీరై వెన్నెలకాంతికి తళుక్కుమంది. తలగడలమీద ఆనుకుని వున్నాడు.




ఆమె మెల్లగా మెట్లు దిగి వచ్చింది. కళ్ళు నవ్వుతున్నాయి పెదిమలపై క్రోధం కంపించింది.

"ఐతే, నాకు డ్రైవింగ్ నేర్పండి; కారు మీదేగా!"

అతను నవ్వాడు, "ఉహు, కారు మాది కాదు, ఉమా – మనది."

కారు వెళ్ళినదిక్కుకేసి చూస్తోంది. మనసులో మల్లెలు వికసించాయి.

పరధ్యాన్నంగా తోటంతా కలియ జూస్తోంది

"అమ్మా!"–అన్న పిలుపు.

ఉమ ప్రక్కకు తిరిగి చూచింది. పాప చేతిలో పుస్తకం.

"అమ్మా! కథ చెప్పు," అంటూ పుస్తకం అందించింది.


ఉమ కథ చెబుతూనే ఉంది, పాప నిద్రపోయింది పాప ప్రక్కలో ఉమ నిద్రపోయింది.

ఎవరో నిద్ర లేపారు. "అమ్మా! అయ్యగార్కి టిఫిన్."

ఉమ చటుక్కున లేచి కూచుంది. కాస్త అలసట తీరినట్లుంది. టిఫిన్ పంపించి వచ్చేసరికి పాప లేచింది. దానికి అన్నం పెట్టి తినటం నేర్పుతోంది. సాయంత్రానికి పిల్లలొచ్చారు. వారిని చూచుకునేసరికల్లా మోహన్ వచ్చాడు.

"నువ్వు త్రాగావా?" కాఫీకప్పు నోటిదగ్గర పెట్టుకుంటూ అడిగాడు.

"ఇంకా లేదు."




"ఇల్లు ఇంత పెద్దది?'' భర్తవైపు ప్రశ్నార్ధకంగా చూచింది.

"నాన్నగారు కట్టించిన ఇల్లు ఉమా...దిగు;" తలుపు తెరిచాడు.

ఆమె కారు దిగి కుచ్చిళ్లు సర్దుకుంది. ఆమెవైపు తదేకంగా చూస్తున్న మోహన్‌వైపు చిరుకోపంతో చూచింది.

మోహన్ నవ్వేశాడు.

నౌకరు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"పిల్లలు లేచారా ?"

"లేరు బాబయ్యా! గిరిజమ్మ లేచారు."

"సామానులు లోపల పెట్టు."

మోహన్ ఉమ చేయి అందుకుని మెల్లెకొక్కాడు. తలుపు సమీపాని కొచ్చాడు. మెష్‌వర్కు తలుపు మాత్రం వేసుంది. ఆ తలుపులోంచి డ్రాయింగ రూమ్ కనబడింది. అధునాతన పద్ధతిలో అమర్చిన ఆ గదిని చూచి క్షణం స్తంభించిపోయిందామె.

"ఉమా..." ఆశగా ఆమెవైపు చూచాడు. ఒకనాడు తనూ వాసంతీ వచ్చారు. ఎంతహడావిడి– పేర్లు చెప్పించారు. ఎంతసందడి, ఎన్ని ఆశీర్వాదాలు, ఎంత సంతోషం! అతని కళ్లు చమర్చినై.

"ఉమా.''

"ఊం."

"నిన్ను నేనుదప్ప ఎవ్వరూ ఆహ్వానించటానికి లేరు ... కుడికాలు పెట్టి



కిటికీలోంచి సెంటుజాజి పువ్వులు వర్షించాయి. తృళ్ళిపడి చూచాడు. వాటిని ఏరుకుని మత్తుగా ఆఘ్రాణించాడు.

భర్త దీర్ఘాలోచనలో వుంటం గ్రహించి ప్రక్కగా కూచుంది.

ఆమె శిగలో జాజిచెండు చందమామను వెక్కిరిస్తోంది.

"ఉమా..." దగ్గరగా జరిగి చేయి అందుకున్నాడు.

చల్లగావుంది. ఆ చేతిని కళ్ళ కద్దుకున్నాడు.

"నీ చేయి చల్లగావుంది. నా మనసు హాయిగావుంది."

"మీరు కవులని నాకు తెలియదు."

ఆమె భ్రూవిలాసాన్ని చూచి నవ్వుతూ, "నీ అందాన్ని చూస్తూ కరిగి పోతూ నన్ను నేను మర్చిపోతాను."

రివ్వున గాలి వీచింది. చల్లనిగాలి తొందరగా వీస్తూ ముఖాల్ని తాకింది. ఏదో గుసగుసలాడి తారట్లాడి వెళ్ళి పోయింది!

"ఉమా, నీకీ విషయం చెప్పాలి క్షమాపణ కోరాలి."

"ఏమిటది? క్షమాపణ!...ఎందుకు? ...ఏం చేశారు?"

"మనం ఎంత శ్రీమంతులమో నీకుగానీ, మీ వాళ్ళకుగానీ ముందర చెప్పలేదు. నీకు వివరాలు చెప్పలేదు... నీ కేమనుకున్నావో కదూ?''

ఆమె కిలకిల నవ్వింది. అతను ముగ్ధుడయ్యాడు.

"నే నేమీ అనుకోలేదు. మీరూ ముకుందరావుగారూ బాగానే రహస్యాన్ని దాచారు. కానీ మా నాన్న చూట్టాని కొచ్చారే, అప్పు డేం జేశారు?''

ఏముంది! ఆ వైపు భాగాన్ని మూసేసి నాల్గుగదుల పోర్షన్ అన్నాము. ఎంతా—ఒక్కగంటకూచుని పిల్లల్ని చూచి వెళ్ళిపోయారు...నా ఉద్యోగం బ్యాంక్‌లో హెడ్ క్యాషియర్ అని చెప్పాను...ఉమా! ఎన్ని అబద్ధాలైనా ఆడొచ్చుకదూ నీ కోసం?"

"మంచిదైతే ఆడినా ఫరవాలేదు. లేనివాళ్ళు ఉందంటేనే గొడవ లొస్తాయి.''


"ఈ ఫర్మ్‌కు డైరెక్టర్‌గా జీతం రెండువేలదాకా ముట్తుంది. ఇంకా మీటింగ్స్ అనీ, సెమినార్ అనీ వెళ్తే చాలా డబ్బు వస్తుంది. ఎన్నో విషయాలు మీకు చెప్పలేదు. అన్నీ అబద్దాలే! నన్ను క్షమించి ఇతర భ్రాభావించకు ఉమా!'' ఆమె హస్తాల్ని కళ్ళ కదుముకున్నాడు.

"అంతలా అడుగుతారేం! ఏం తప్పుచేశారని...మీ దంతా పిచ్చి..." ఒక చేయి విడిపించుకుని అతని నుదుకు మృదువుగ రాసింది.''

ఆమె హస్తాన్ని హృదయంపైన వుంచుకుని పట్టుకున్నాడు. "ఇంకో విషయం వుంది ఉమా! నీ వేమనుకుంటావో, ఏమంటావోనని సంకోచమూ, భయమూ వున్నాయి...చూడు నా హృదయవేగం...నే నెంతగా చలించి పోతున్నానో గమనించు!"

"ఏమిటదీ ఎందు కలా బాధపడ్తున్నారు? చెప్పండి నే నేమీ అనను, ఒట్టు;" భర్తకు మీదుగా వంగి ఆరాధిస్తున్నలా అతని కళ్ళలోకి చూచింది. గుండె వేగం హెచ్చింది.

"విను...ఉమా...బాగా విను...




మరి.. మరి... ఉమా . నీవు తల్లివి కాగలవు..." అతను గట్టిగా కళ్లు మూసుకున్నాడు

ఒక్క క్షణం ఉమ హృదయం కొట్టుకోవటం మర్చిపోయినట్లుంది...ఆమె నివ్వెరపోతూ భర్తను చూచింది ఆతని కళ్ళు తెరుచుకోలేదు ఆమె చేతిని మాత్రం గట్టిగా పట్టుకుని వున్నాడు

ఉమకు అతని మాటలు అర్థం మౌతున్నాయి తను తల్లి కాగలదు అంటే...? అంటే...! అంత అదృష్టమా! ఈ వివాహంతో తన వ్యక్తిత్వం ధ్వంసమైపోతుందని, స్త్రీ కుండే కోర్కె నరికివేయబడి, మోడుబారిపోతుందని భావించింది. కానీ తన కా ఆనందం లభిస్తుంది తన కోర్కె సిద్ధిస్తుందన్న భావనతో ప్రాజ్ఞురాలైపోయింది. ఆమె ముఖంలో వింత కాంతి ద్యోతకమైంది "ఏమండీ .. ఇలా చూడండి..." మృదువుగ ఉద్రిక్త అయి పిల్చింది

మోహన్ కళ్ళు తెరిచాడు ఆమె ముఖారవిందాన్నవలోకిస్తూ లెచి కూచున్నాడు..."అంత అబద్ధం ఆడినందుకు ... క్షమించావా...!ఉమా!"

ండు చేతుల్లోకి ఆమె చెంపలు తీసు
ని సూటిగ ఆ కళ్ళల్లోకి చూచాడు

ఆ చూపుల అనురాగ స్రవంతిలో
ునకలు వేస్తూ, ఆ కళ్ళల్లో తార
లలోని కాంతిలో కరగిపోతూ
న్మయు డయ్యాడు

ఆమె భర్త హృదయంపై తల
న్చి మెల్లగ గొణిగింది "కృతజ్ఞు
ాల్ని."

ఆ కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా గడిచి
ోయాయి

ఆ వెన్నెల వెదజల్లిన వెలుగులో
చ్చపువ్వులా గుంభనగా వున్న
ాంతిలో ఆ ప్రేమికులు ప్రకృతి
ందాలమధ్య పరవశించిన వేళలో...

మోహన్ చటుక్కున లేచి జేబి
ంచి చిన్న ప్యాకెట్ తీశాడు
ాన్ని తెరచి లోపలివస్తువును చేతు
్లోకి తీసుకున్నాడు.

అది తళతళ మెరిసిపోతూంది. ఆ
ాంతిపుంజాలకేసి విస్ఫారిత నయనా
తో అవలోకించింది ఆ వెలుగు
లుగు ఆమె నేత్రద్వయం కాంతితో
ోటీబడలేకపోతోంది

"ఇది నా స్వల్పకానుక ఉమా! నేను
కేమీ ఇవ్వలేదు కదూ...ఇంత
రకు ?"

ఆమె నిశ్చేష్టితయై చూస్తోంది ఆ
ంజాల నెక్లెస్‌ను స్వయంగా ఆమె
ెడను అలంకరించాడు. మహాశిల్పిచే
మలచబడ్డ పాలరాతి కంఠంతో సరి
తూగగల ఆ కంఠాన్ని గట్టిగా
చుంబించాడు.

"ఇంత ఖరీదు పెట్టి..."

అతడు ఉమ పెదిమలను చలించ
నివ్వలేదు. ఆ క్షణంలో ."అమ్మా!"
అన్న పిలుపు.

ఉమ చటుక్కున సర్దుకుని భర్తను
మృదువుగా త్రోసి నుంచుంది.

"అబ్బ!" విసుక్కున్నాడు
మోహన్

"ఇప్పుడే వస్తాగా," ప్రతిమాలు
తున్నలా అని మెల్లగా చేయి విడిపించు
కుంది

"అమ్మా..." కిటికీలోంచి తేలి
వచ్చింది పిలుపు

"వస్తున్నా తల్లీ!" అంటూ హడా
విడిగా లోపలి కెళ్ళింది

ఆమె కట్టుకున్న తెల్లచీర వెన్నెల్లో
కలిసిపోయింది ఆమె కురుల్లోని జాజి
మాల చందమామలా ప్రకాశిస్తోంది
రాలిపడిన పూలను దోసిట పట్టుకుని
మత్తుగ ఆఘ్రాణిస్తూ ఆమెకోసం నిరీక్షి
స్తున్నాడు మోహన్

"నాకు కావలసినది భార్యకాదు
నా బిడ్డలకు తల్లి."

హృదయంలో ఆ మాటలను
వల్లించుకుంటూ తృప్తిగా కళ్ళు
మూసుకున్నాడు